**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08.08.2018.**

# బ్యాగ్‌ను దొంగిలించిన మహిళా నిందితురాలు అరెస్ట్

***ఆమె వద్దనుండి రూ.6 లక్షల విలువ చేసే బంగారపు వస్తువులు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.08.08.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, కాల్‌ట్యాక్స్ రోడ్డు, రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న 55 సంవత్సరాల వయస్సు కలిగిని ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితురాలు, చేపల వ్యాపారం, బోమ్మల వ్యాపారం మరియు కాళీగా ఉన్న సమయంలో చెత్త కాగితాలు వేరుతూ ఉండగా ది.07.06.2017న కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి నల్లగేటు సమీమంలో ఒక ఇంటి ముందు కారులో ఉన్నటువంటి బంగారు వస్తువులు కలిగిని హ్యాడ్ బ్యాగ్‌ను నిందితురాలు ఎవరికి అనుమానం రాకుండా దొంగిలించి అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితురాలు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.08.08.2018న విజయవాడ, కాల్‌ట్యాక్స్ రోడ్డు, రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న మహిళను అరెస్ట్ చేసి, ***ఆమె వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువ చేసే బంగారపు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

--xx--